తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాదాద్రి భువనగిరి
ఆదివారం
14 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :



# లోక్ అదాలత్ లో 9017 కేసులు పరిష్కారం

**రాజీ పడితే ఇద్దరూ గెలిచినట్టే..**

**కక్షిదారులకు డబ్బుతో పాటు సమయం ఆదా..**

**కే.అనిత సీనియర్ సివిల్ జడ్జి కమ్,**

**మండలం న్యాయ సేవా సంస్థ అధికారి చైర్మన్**

**లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు**

**దేవరకొండ, సెప్టెంబర్ 13(జనంసాక్షి)**
జాతీయ లోక్ అదాలత్ కేసుల సత్వర పరిష్కారానికి చక్కటి వేదిక లాంటిదని, రాజీమార్గమే రాజా మార్గమని, లోకదాలతో తీర్పే అంతిమ తీర్పు అని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా అధికారిక సంస్థ చైర్మన్ కె.అనిత అన్నారు. శనివారం పట్టణంలోని కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల న్యాయ సేవా అధికారిక సంస్థ చైర్మన్ కె అనిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కే వి ఎస్ హరీష్ బాబు, అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా పి. స్నేహమాట్లాడుతూ క్షణిక ఆవేశంలో పెట్టుకున్న కేసులను లోక్ అదాల ద్వారా పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్‌లో ఇరువర్గాల ఆమోదం ఉంటుం దనీ, కాబట్టి ఇద్దరూ గెలిచి నట్లుగా భావించాలన్నారు. జాతీయ లోక్ అదాలత్ తో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు డబ్బుతో పాటు సమయం కూడా




ఆద అవుతుందన్నారు. శనివారం జరిగిన లోకదాలత్ సందర్బంగా క్రిమినల్ కేసులు 55, సివిల్ కేసులు 17, ఎంసీ 1, డివిసి 1,సిసి అడ్మిషన్స్ 30, బ్యాంకు పి ఎల్ సి 13, పెట్టి కేసులు 8900 మొత్తం 9017 పరిష్కారం అయ్యాయని తెలిపారు. కక్షిదారులు డిడి రూపంలో 7,35,000 /- రూపాయలు జరిమానా రూపంలో 83,000/- చెల్లించినట్లు తెలిపారు. కేసులతో గొడవలు పెట్టుకోవద్దని, పంథాలకు పోకుండా కేవలం రాజీమార్గమే ఉత్తమమైందని సూచించారు. న్యాయవాదులు, పోలీసులు ఎప్పటికప్పుడు ప్రజల్లో అవగాహన కల్పించి ఎక్కువ కేసులు పరిష్కరించే దిశగా అవగాహన కల్పించారాని అన్నారు.రెట్టింపు ఉత్సాహం తో కేసులను పరిష్కరించు కోవడంపై వర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు సన్నాయిల ఉమామహేశ్వర్,ఏపీపీలు సంతోష్ కుమార్, రూపంజలి,ఏ జి పి రమాశంకర్, న్యాయవాదులు,పోలీస్ శాఖ అధికారులు మరియు సిబ్బంది, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ కింద 4800 ఎకరాలకు అందని నీరు

**○ ఇబ్బందులు పడుతున్న రైతులు**

**○ రైతులకు యూరియా పంపిణీ చేయని దద్దమ్మ సీఎం రేవంత్**

**○ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**



**హాలియా, సెప్టెంబర్ 13 జనంసాక్షి:**
ముప్పారం ఎల్ 3 లిఫ్ట్ గత ఏడాది సెప్టెంబర్ లో కూలి పోతే ఇంతవరకు ప్రభుత్వం పనులు పూర్తి చేయలేదని.. లిఫ్ట్ కింద 4800 ఎకరాలకు పంట చేలకు నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. నిడమనూరు మండలం, ముప్పారం ఎల్ 3 లిఫ్ట్ కెనాల్ సైడ్ వాల్స్ కూలిపోగా శనివారం ఆయన రైతులతో కలిసి పర్య వేక్షించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మాట్లా డుతూ టెండర్లు పూర్తయినా ఇప్పటివరకు లిఫ్ట్ పై స్థానిక ఎమ్మెల్యే రివ్యూ నిర్వహించలేదని.. రెండు మండలాల్లో సాగునీరు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. తలాపున కృష్ణా ఉండి భారీ వర్షాలు పడుతున్నా నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రెండు నెలలలో పూర్తయ్యే లిఫ్టును ఇప్పటివరకు పూర్తి చేయక పోవడం సిగ్గుచేటు అని.. కాంగ్రెస్ పాలనలో యూరియా దొరకక ఇబ్బంది పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను పట్టించుకోవటం లేదని.. పక్క రాష్ట్రంలో లేని యూరియా కొరత తెలంగాణ రాష్ట్రంలో రావడం దద్దమ్మ సీఎం రేవంత్ రెడ్డి చేతకానితనం వలనే దుయ్యబట్టారు. గతంలో కెసిఆర్ రైతులకు ఏలా యూరియా అందించారో కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలని.. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత వల్లే రాష్టం లో యూరియా కొరత అని తక్షణమే రేవంత్ రెడ్డి యూరియా పై సమీక్ష నిర్వహించి రైతులకు యూరియా అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ఖరీఫ్ లో రైతులు యూరియా దొరకక ఇబ్బంది పడుతుంటే ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి వచ్చే సంవత్సరం కోసం రైతులు యూరియా దాచుకోవడం వల్లే కొరత ఏర్పండింది అనడం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, తాటి సత్యపాల్,బొల్లం సైదులు, మెరుగు రామలింగయ్య, దాసు, నల్లమోతూ వెంకటేశ్వర్లు,ఉన్నం భాస్కర్, పిల్లి రాజు, కాట్నం నాగరాజు గౌడ్, జక్కుల శ్రీను, కదిరే కొండల్, కాట్నం నాగరాజు,కాట్నం సతీష్ గౌడ్, గౌరు సాయి, మామిడి శంకర్, కూరాకుల మణి, కూరాకుల శంకర్, పిల్లి మారుతి తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రైతన్నలకు భరోసా సాదా బైనమాలకు మోక్షం

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో సాదా బైనామా భూములున్న రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పందని సాదా బైనామా దరఖాస్తుల క్రమబద్దీకరణ కోసం తెలంగాణ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జీఓ ఎంఎస్ నెంబర్ 106 ను జారీ చేసిందని సాదా బైనామాలను క్రమబద్ధీకరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పలు వేదికలపై ప్రకటించిన విషయం తెలిసిందేనని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్దికరణ తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయ పరమైన వివాదాలతో మధ్యలోనే అటకకెక్కిందిని ఇటీవల సాదా బైనామా క్రమబద్ధికరణకై తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నిండా రెండు ఏండ్లు గడవకముందే 2023 అసెంబ్లీ ఎన్నికలకి ముందు ఇచ్చిన హామీలని ఒకటోకటిగా నెరవేర్చుతూ ప్రజల పట్ల ప్రజా ప్రభుత్వ చిత్తశుద్దిని నిలబెట్టుకొంది అని సాదా బైనామా క్రమబద్ధికరణకై కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్వోర్ -2025 భూభారతి చట్టాన్ని తీసుకోచ్చి సెక్షన్ -6, సబ్ సెక్షన్ -1 ద్వారా దరఖాస్థులు క్రమబద్దీకరణ అవకాశం కల్పించింది అని అన్నారు. గత ప్రభుత్వం సాదాబైనామా క్రమ బద్దికరణకి తీసుకోచ్చిన ఆర్ వో ఆర్ చట్టం -2020 చిత్తశుద్ధి లోపించి న్యాయపరమైన వివాదాలతో మధ్యలోనే నిలిచిపోయింది అని గుర్తు చేశారు.ఈ సాదా బైనామా క్రమబద్దికరణ కార్యక్రమం ద్వారా రాష్టం లోని దాదాపు 9 లక్షల 80 వేల మంది చిన్న సన్నకారు రైతులకి లబ్ది చేకూర్చుతుంది అని సంతోషం వ్యక్తం చేశారు. ఇంతటి బృహతకర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి కొన్ని లక్షల మంది కళ్ళల్లో ఆనందానికి కారణమైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ఎమ్మెల్యే బాలునాయక్ లకు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# గణేష్ చందా ఇవ్వలేదని కుటుంబం బహిష్కరణ

## ఘటనపై మానవ హక్కుల కమీషన్ కు ఫిర్యాదు

**మత్రిగూడ, సెప్టెంబర్ 13(జనం సాక్షి)**
జగిత్యాల జిల్లా కల్లేడ గ్రామంలో కుల బహిష్కరణ సంఘటన గణపతి ఉత్సవాలకు చందాగా 1116 రూపాయలు చెల్లించలేదనే కారణంతో నాలుగు కుటుంబాలను గ్రామ సంఘం బహిష్కరణ తోపాటు కుటుంబాలతో ఏ వ్యక్తి మాట్లాడినా 25,000 రూపాయల జరిమానా విధించిన ఘటనపై నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఇన్ పవర్ మెంట్ సోషల్ జస్టిస్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు.గణేశ్ ఉత్సవానికి చందా ఇవ్వలేదని 4 కుటుంబాలను సామాజికంగా ఒత్తిడి చేసి, బహిష్కరించడం తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనేనని ఎన్ ఎఫ్ పి ఈ ఎస్ జె తీవ్రంగా ఖండించింది.వ్యక్తిగతంగా నిర్ణయం తీసుకునే హక్కును గౌరవించాల్సిన సమాజంలో ఇటువంటి వేధింపులు అసహ్యకరమైనవి.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా రాష్ట్ర మానవ హక్కులకమిషన్‌కు ఫిర్యాదు పై తగిన చర్యలు తీసుకోవాలని కోరింది.

ప్రధానంగా సూచించిన విషయాలు విషయాలు...

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి వ్యక్తికి జీవించే హక్కు,వ్యక్తిగత స్వేచ్ఛ హామీ ఇవ్వబడిందిబీసామాజిక ఒత్తిడితో లేదా బలవంతంగా చందాలు వసూలు చేయడం ఈ హక్కుకు విరుద్ధం.ఆర్టికల్ 19(1)(ఎ) ప్రకారం అభిప్రాయ స్వేచ్ఛకు, ఆర్టికల్ 19(1)(సి) ప్రకారం సంఘంగా ఉండే హక్కుకు భంగం కలిగించేలా ఒత్తిడిని ప్రయోగించడం చట్టవిరుద్ధం.భారత శిక్షాస్మృతి బి ఎన్ ఎస్ లోని సెక్షన్ 351(క్రిమినల్ ఇంటిమిడేషన్%-%బెదిరింపు), ప్రకారం బెదిరింపులు,మానసిక హింసకు శిక్షలున్నాయి.వీటిని ఆధారంగా తీసుకుని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలి.రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చట్టం,1993 ప్రకారం మానవ హక్కుల ఉల్లంఘనపై విచారణ చేసి,బాధితులకు తక్షణ న్యాయం అందించాల్సిన బాధ్యత ఉంది. సామాజికంగా ఒత్తిడి చేయడం, బహిష్కరించడం ద్వారా సమానత్వాన్ని కాపాడాల్సిన రాజ్యాంగ లక్ష్యానికి విఘాతం కలిగింది.అందువల్ల ప్రభుత్వ చర్యలు తప్పనిసరి.



**సిఫార్సులు..**

బి ఎన్ ఎస్ సెక్షన్‌లు 351 ప్రకారం కేసు నమోదు చేసి బాధితులకు రక్షణ కల్పించాలి.

ఇటువంటి ఘటనలపై ప్రత్యేకంగా కేసులు నమోదు చేయాలి.గ్రామ,మండల,జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలునిర్వహించి,చట్టపరమైన హక్కులపై ప్రజలకు విద్య ను అందించాలి.బాధితులకు తక్షణంగా పోలీసు రక్షణ కల్పించి,వేధింపులను నిలువరించాలి.

బలవంతపు చందాల వసూళ్లపై నియంత్రణ కోసం స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలి.

ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కును కాపాడేందుకు, న్యాయసమ్మతమైన చర్యలు చేపట్టాలని నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఏం పవర్ మెంట్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, మానవ హక్కుల కమిషన్‌ను కోరింది.బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తక్షణ సహాయాన్ని అందించాల్సిన అవసరం ఉంది.నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ సోషల్ జస్టిస్ ప్రెసిడెంట్ కంచర్ల నిశాంత్ కుమార్ సాగర్ తెలంగాణ హైకోర్టు అద్వకేట్ కోరారు.

# విద్యాసంస్థల యాజమాన్యాలు ,విద్యార్థి సంఘాల భారీ నిరసన

## సోమవారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉన్నత విద్యాసంస్థల నిరసన కార్యక్రమాలు





**ఖమ్మం, సెప్టెంబర్ 13 జనం సాక్షి)**
డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు ఖమ్మం యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు ,విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చలసాని సాంభశివరావు మాట్లాడుతూ ఫీజు రీయింబుర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబం ధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితా లను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు.ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని అదే విధంగా మంగళవారం ధర్నాచౌక్ నందు యాజమాన్య సంఘాలు మరియు అధ్యాపకులు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాద్యులు ప్రభాకర్ రెడ్డి మరియు ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.



# ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి

## తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పాయం రమేష్

**ఆళ్లపల్లి మండలం సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**
మండల పరిధిలోని ఆదివాసీలందరూ బైకులపై రెక్కల్ రామక్క గుడి దగ్గర నుండి మహా ర్యాలీగా వచ్చి ఆళ్లపల్లి మండలం సెంటర్లో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు,అదిలాబాద్ పార్లమెంటు మాజీ ఎంపీ సోయం బాబురావు ఫ్లెక్సీలకు పాలాభిషేకం. ఈ సందర్భంగా ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొడియం బాలరాజు,తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించే వరకు ఆదివాసీల ఉద్యమం ఆగదని తెలిపారు ఈ మేరకు శనివారం ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు గ్రామం నుంచి రాయపాడు వరకు బైక్ ర్యాలీ నిర్వహించి మండల కేంద్రంలో ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు పాయం రమేష్ అధ్యక్షతన ఆదివాసి సంఘాల రౌండ్ టేబుల్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. (1976) సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఎస్టీ జాబితాలో కలిపిన లంబాడీలకు తెలంగాణ ఏర్పాటు తర్వాత వారికి ఎస్టీ రిజర్వేషన్ వర్తించదని,వారు కేవలం జీవో ద్వారానే 48 ఏళ్ల నుంచి ఎస్టీలుగా కొనసాగుతున్నారని ఇటీవల సుప్రీంకోర్టులో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబురావు,పిటిషన్ వేశారని గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో లంబాడ కులం ఎస్టీనా? కాదా? అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని వివరాలు కావాలని సుప్రీంకోర్టు కోరిందని తెలిపారు.విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాల్లో ఆదివాసులు త్రీవంగా అన్యాయానికి గురవుతున్నారని అన్నారు మహారాష్ట్ర కర్ణాటక రాజస్థాన్ ల నుంచి వలస వచ్చిన లంబాడల వల్ల ఆదివాసీల అస్తిత్వం లేకుండా చేసిందన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పాయం నరసింహారావు,పెండకట్ల పాపారావు,పాయం నరసింహారావు, పడిగ సమ్మయ్య,ఆదివాసి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తిరుపతి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా సెప్టెంబర్, 13 జనంసాక్షి**
హ లియా పట్టణం, బత్తుల తిరుపతయ్య గారు ఇటీవల మరణించడం వలన శనివారం నాడు మాజీ ఎమ్మెల్యే నోముల భగతు తిరుపతయ్య నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణం అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సురభి రాంబాబు,పొదిల్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు చేగొండి కృష్ణ, పట్టణం యూత్ అధ్యక్షులు పగడోజు సైదా చారి, మాతంగి కాశయ్య, మహిళా అధ్యక్షురాలు గడ్డం రమణ,కిలారి కృష్ణ, బూడిద గోవింద్, గురజాల సైదులు, గడ్డం సోము, పిల్లి వెంకట్, బుర్రి సందీప్ తదితరులు పాల్గొన్నారు..



# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని సూర్యాపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.లక్ష్మీశారద అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన లోక్ అదాలత్ కు హాజరైన ప్రజలకు లయన్స్ ఇంటర్నేషనల్ 320ఈ రీజియన్ 5 ఆధ్వర్యంలో జిఎంటి కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు సౌజన్యంతో ఏర్పాటు చేసిన అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు.లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఫ్రీ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా గత 23 రోజులుగా అల్పాహార పంపిణీ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఫర్వీన్ కౌసర్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్,అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమత, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే,లయన్స్ ఐ హాస్పటల్ చైర్మన్ దోసపాటి గోపాల్, ఆర్పీ కొండా సంతోష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు మిర్యాల సుధాకర్,సెక్రటరీ గుండా లక్ష్మయ్య, పెండెం చంద్రశేఖర్, నూకల వెంకటరెడ్డి, పటేల్ నరసింహారెడ్డి, యామ రామ్మూర్తి, ఈగ దయాకర్ గుప్త,చీకూరి కృష్ణ, బొమ్మగాని శ్రీనివాస్, హరి, మిర్యాల రామ్మూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంధనం రీఫిల్లింగ్ లో జాగ్రత్త.!

## పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన సూచన

**మర్రిగూడ, సెప్టెంబర్ 13 ( జనంసాక్షి)**



వాహనాల్లో ఇంధనం రీఫిల్లింగ్ చేసుకునే సమయం లో వినియోగదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.ఇటీవల ఆయా పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్,లో నీళ్ళు కలసి వచ్చాయని ఫిర్యాదులు వచ్చిన సందర్భంగా రఘునందన్ స్పందిస్తూ..పెట్రోల్ పోసేటప్పుడునాజిల్ పైకెత్తి పోయడం వల్లఇంధనం మాత్రమే వస్తుందా.. లేక నీళ్లు కూడా ఏమైనా.. వస్తున్నాయా?!అని పరిశీలించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. అంతే వినియోగదారులు పెట్రోల్ బంక్ లోరశీదు తప్పని సరిగా తీసుకోవాలని సూచించారు.ఒక వేళబంకు యాజమాన్యం జరిగిన పొరపాటు కు బాధ్యత వహించపోతే వినియోగదారులకు సదరు బంక్ పై కేసు పెట్టాల్సి వస్తేపెట్రోల్ బంక్ లో తీసుకున్న రశీదు మాత్రమేరుజువు గా ఉపయోగపడుతుందనిమాచన రఘునందన్ చెప్పారు.సాధ్యమైనంత వరకు విద్యుత్తు సరఫరా లేని సమయం లో ఇంధనం రీఫిల్లింగ్ కు ప్రయత్నం చేయకపోవడం కూడా కొన్ని అనవసర వాగ్వాదాలకు ఆస్కారం ఉందని.పెట్రోల్ బంక్ లో పని చేసే వాళ్ళు ప్రతి ఒక్కరితో నూ సార్ మేడం అని సంబోధించి వినియోగదారులను వి ఐ పి గా పరిగణించాలని అన్నారు.

# గుర్రం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే జూలకంటి

**మాడ్గులపల్లి సెప్టెంబర్ 13(జనంసాక్షి):**




మండలంలోని చెర్వుపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గుర్రం సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది. శనివారం ఆయన నివాసంలో నిర్వహించిన గుర్రం సుధాకర్ రెడ్డిదశ దినకర్మ కార్యక్రమంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తిప్పర్తి మాజీ జడ్పిటిసి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డిలు పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం కలిగిన గుర్రం సుధాకర్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో భట్టి ప్రలోభాలకు దిగాడు

- బ్రోకర్లతో భట్టి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నాడు
- గత పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో ఏనాడు అలా జరగలేదు
- చింతకాని ముఖ్య నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



**చింతకాని ,సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**
చింతకాని మండల ముఖ్య నాయకుల సమావేశం మండల కేంద్రంలో నిర్వహించారు.. ఈ సమా వేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భట్టి విక్రమార్క అధికార మదంతో,ఓటమి భయంతో.. బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు అని విమర్శించారు. కమిషన్లతో వచ్చే డబ్బులతో ప్రలోభాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని కదిలించడం భట్టి విక్రమార్క తరం కాదని కమల్ రాజు దుయ్యబట్టారు, అదేవిధంగా భట్టి విక్రమార్క చిల్లర రాజకీయాలు మానుకోవాలని, పోలీసులు, అధికారులు కొంత మంది బిఆర్ఎస్ నేతలుకు ఫోన్ చేసి కాంగ్రెస్లో కి చేరాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని తన దగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని కమల్ రాజు ఆరోపించారు.వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా చెల్లిస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు.సోషల్ మీడియా కార్యకర్తలకు ఫోన్ చేసి బెదిరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ గురజాల హనుమంతరావు , జిల్లా రైతు నాయకులు మంకెన రమేష్ , మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు , మాజీ ఎంపీపీ రత్నాకర్ , సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షులు కన్నబోయిన కుటుంబరావు, మాజీ సర్పంచ్ సురేష్ మాజీ ఎంపీటీసీ భగవాన్ , మాజీ సర్పంచ్ కొండలు , సీనియర్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ అధ్యక్ష కార్యదర్శులు మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 15న ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి) :**
జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఈ నెల 15న సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆ సంఘం సూర్యాపేట మండల అధ్యక్ష , కార్య దర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మ్యాక్సీ విజన్ శరత్ లేజర్ కంటి హాస్పిటల్, వరంగల్ వారి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ వైద్య శిబిరంలో భాగంగా వైద్య పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు.ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, ఆరోగ్యశ్రీ కార్డు కలిగిన వారు, రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు, జర్నలిస్టులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మట్టి పాత్రలతో.. ఆరోగ్యానికి మేలు

### ఎడ్ల హిమబిందురెడ్డి

**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**
మట్టి పాత్రలలో ఆహారాన్ని భుజిస్తే.. ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని బచ్పన్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఎడ్ల హిమబిందురెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం రత్నానగర్ లోని బచ్పన్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సాంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా విద్యార్థులకు శనివారం ప్రాజెక్టు వర్క్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు వర్క్ లో భాగంగా కుమ్మరులో మట్టితో చేసిన పాత్రలు, కుండలు తయారు చేసే విధానాన్ని చూపించారు. మట్టి పాత్రల ఆవశ్యకతను వివరించారు. మట్టి పాత్రలలో భుజిస్తే, పానీయాలను తాగితే కలిగే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎడ్ల హిమబిందు రెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్, స్టీల్ వస్తువులతో పోల్చితే మట్టి పాత్రలో పర్యావరణానికి మేలు చేస్తాయన్నారు. మట్టితో చేసిన పాత్రలు పర్యావరణంతో పాటు మానవ ఆరోగ్యానికి సైతం లాభదాయకమన్నారు. మట్టి పాత్రలో భుజిస్తే శరీరానికి పోషకాల అందడమే కాకుండా ప్రకృతి సిద్ధమైన రుచి సైతం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.






## అక్రమ కేసులపై జర్నలిస్టుల ధర్నా

**అశ్వారావుపేట సెప్టెంబర్ 13,(జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట లో జర్నలిస్టుల పై అక్రమ అరెస్టులు ఖండిస్తూ జర్నలిస్ట్ లు రాస్తారోఖో నిర్వహించారు. ఖమ్మం జిల్లా కొనిజర్ల లో యూరియా కష్టాలపై న్యూస్ కవర్ చేస్తున్న జర్నలిస్ట్ సాంబశివరావు సహా మరో ఇద్దరు వీడియో గ్రాఫర్ ల పై అక్రమ కేసులు నమోదు చేయడం హేయమైన చర్య అని జర్నలిస్ట్ సంఘాలు ఆందోళన చేపట్టారు. బస్మాసురుడు తన నెత్తిపై తానే చేయి పెట్టుకున్న చందంగా అధికార మదంతో రాజకీయ నాయకులు జర్నలిస్టులపై ఉక్కు పాదం మోపాలనుకుంటే అది వారికే నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. కొనిజర్ల ఘటనలో యూరియా ఇచ్చినా ఇవ్వకపోయినా సదరు ఘటన ఒక జర్నలిస్టు దానిని వార్త మాత్రం గానే చూస్తాడని, కానీ అధికార ప్రభుత్వం అక్కసుతో జర్నలిస్ట్ పై తప్పుడు కేసులు పెట్టి మీడియా గొంతు నొక్కాలని చూస్తోందని, దీన్ని సహించేది లేదని మీడియా జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు బే షరతుగా ఎత్తివేయాలని అశ్వరావుపేట జర్నలిస్టులు డిమాండ్ చేశారు. జర్నలిస్టులు చేపట్టిన నిరసన ధర్నాకు స్థానిక బిఆర్ఎస్ నాయకులు సంఘీభావంగా ధర్నాలో పాల్గొనగా, అధికారపక్షం ప్రతిపక్షం ఎవరైనా సరే జర్నలిస్టుల విషయంలో ఇలాంటి చర్యలు చేస్తే రాబోయే రోజుల్లో యావత్ మీడియా శక్తి సంఘటితంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.హైవే పై జర్నలిస్టులు ధర్నాతో ఖమ్మం రాజమండ్రి హైవేపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి.

### గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో

## స్పాట్ అడ్మిషన్లు

- ఈ నెల 15 నుంచి 20 వరకు కౌన్సిలింగ్
- ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట మండలం బాలెంల సమీపంలోని అరవిందాక్ష ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో వివిధ గ్రూపుల్లో మిగిలిన ఎస్సీ సీట్లను భర్తీ చేయుటకు ఈ నెల 15 నుండి 20వ తేదీ వరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నీల శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను బీకాం (కంప్యూటర్ అప్లికేషన్స్), బీఎస్సీలో ఎంపీసీ, ఎంఎస్ డీఎస్, బిజెడ్ సీ, ఎంజెడ్ సీ గ్రూపులలో మిగిలిన ఎస్సీ సీట్లు భర్తీకై స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఉత్తీర్ణులైన విద్యార్థినిలు సంబంధిత సర్టిఫికెట్స్ తీసుకొని ఈ నెల 15 నుండి20 వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కళాశాల ప్రాంగణంలో జరిగే కౌన్సిలింగ్ కి హాజరు కావాలని తెలిపారు. టీసీ, బోనీఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, ఐదు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, దోస్త్ ఐడి సమర్పించాలని తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 7995010681లో సంప్రదించవచ్చని తెలిపారు.

## వసతి గృహాల్లో మెరుగైన సౌకర్యాలు

### సంక్షేమ వసతిగృహాల్లో తల్లిదండ్రులతో సమావేశం..

### కోదాడ తహసీల్దార్ వాజిద్ అలీ..

**కోదాడ, సెప్టెంబర్ 13( జనంసాక్షి)**
ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తుందని కోదాడ తహసిల్దార్ వాజిద్ అలీ తెలిపారు. శనివారం పట్టణంలోని బాలాజీ నగర్ ఎస్సీ,ఏ బాలుర హాస్టల్, ఆనంత గిరి రోడ్డులో బాలుర ఎస్సీ బి వసతి గృహాల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పిల్లలకు మొదటి గురువు తల్లిదండ్రులేనని అన్నారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులు గమనించి వసతి గృహంలో జరిగే సమావేశలకు తరచూ హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ కు దీటుగా ఎంతో ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్ లో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య వసతి సౌకర్యాలు కల్పిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో వార్డెన్లు బి ప్రభాకర్, దేశబోని సైదులు, ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా, ఉపాధ్యాయులు ప్రభాకర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...



## విద్యార్థినులు అన్ని రంగాలలో రాణించాలి

### జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం నర్సిరెడ్డి



**హుజూర్ నగర్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి ):**
ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు చదువుల్లో ఆటపాటల్లో సాంస్కృతిక క్రీడా రంగాల్లో ముందుండాలని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం నర్సిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం నందు నిర్వహించిన హాస్టల్ విద్యార్థినిలు తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థినిలకు కావలసిన వసతులు, కల్పిస్తూ పౌష్టికాహారాన్ని అందిస్తూ ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ తో కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ప్రయోజకులై తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు విద్యా వసతిని కల్పించిన ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. అదేవిధంగా విద్యార్థినిలు తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పాఠశాల నుండి, హాస్టల్ నుండి, ఇంటికి వచ్చినప్పుడు తమ పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు. తద్వారా నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, నేరాలు ఘోరాలు, చెడు వ్యసనాలు, అలవాట్లకు వారు దూరంగా ఉంటారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారిణి బొంత సరిత ప్రభుత్వ బాలికలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### సింగరేణి కార్మికుల సొంతింటి కల

## నెరవేర్చాలని ఓపెన్ బ్యాలెట్

**టేకులపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**



సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని సిఐటీయు ఆధ్వర్యంలో ఓపెన్ బ్యాలెట్ కు శనివారం శ్రీకారం చుట్టారు. ఈ ఓపెన్ బ్యాలెట్కు కార్మికుల్లో అనూహ్య స్పందన లభించింది. దీంతో సింగరేణి యాజమాన్యం జీర్ణించుకో లేకపోయింది. కోయగూడెం ఓపెన్ కాస్ట్ నందు సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని కోరుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయు)ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేస్తున్న సీటు ఈరోజు కార్మికుల వద్దకు వెళ్ళి ఓపెన్ బ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం జరుగకుండా సింగరేణి సంస్థ అధికారులు తీవ్ర ప్రయత్నం చేసిన, పెద్ద ఎత్తున ఈ ఓపెన్ బ్యాలెట్ లో కార్మికులు పాల్గొన్నారు. సింగరేణి యాజమాన్యం ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొనకుండా నిఘా ఏర్పాటు చేసి నాయకులు లోపలికి పోకుండా ఖటిన ఆంక్షలు యాజమాన్యం విధించినది. అయినా కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి మహ్మద్ అబ్బాస్ లు పాల్గొని మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం లాభాలు ప్రకటించి, 35శాతం చెల్లించాలని, సొంతింటి పథకం అమలు పర్చాలని, దీనివల్ల ప్రభుత్వానికి, కంపెనీకి లాభం చేకూరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడ్డ 42 వేల కోట్ల రూపాయలు యాజమాన్యం తిరిగి రాబట్టాలన్నారు. మారుపేర్ల సమస్య తక్షణమే పరిష్కరించాలని,పాన్ ఆధార్ లింక్ కాక ఇన్కమ్ టాక్స్ అధిక మొత్తంలో రికవరీ అవుతుందని, డిపెండెంట్ ఉద్యోగాలు పెండింగ్లో పడుతున్నాయని, అధికారులకు చెల్లిస్తున్నట్లు అలవెన్స్ (పేర్క్స్) పై ఇన్కమ్ టాక్స్ కార్మికులకు కూడా చెల్లించాలన్నారు, మెడికల్ బోర్డు ప్రతినెల నిర్వహించి గతంలో లాగా అన్ఫిట్ ఇన్ వాల్యూ డేషన్ చేయాలి,క్లారికల్ టెస్ట్ నోటిఫికేషన్ ఇచ్చి ఇప్పటివరకు టెస్ట్ నిర్వహించలేదని, వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. 2016- 17 బ్యాచ్ జే ఎం ఈ టి వారికి ఖాళీలతో సంబంధం లేకుండా ఓవర్మెన్ ప్రమోషన్ ఇవ్వాలని, సర్ఫేస్ ఖాళీలు గతంలో ఉన్న పద్ధతి ప్రకారం భర్తీ చేయాలని, బేసిక్ ప్రొటెక్షన్ కల్పించాలి, ఈపీ ఆపరేటర్స్ కి ఖాళీలతో సంబంధం లేకుండా టైం టు టైం అప్డేట్ ప్రమోషన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల తో సిఐటియు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపడుతు న్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## అవుట్సోర్సింగ్ వర్కర్ల 2వ రోజు నిరవధిక సమ్మె

**టేకులపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**




అవుట్సోర్సింగ్ వర్కర్ల నిరవధిక సమ్మె రెండవ రోజుకు చేరింది. కోయగూడెం, సంపత్ నగర్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలివేజ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, టైమ్ స్కేల్ అమలు చేయాలని, కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని,మరణించిన వారి కుటుంబ సభ్యులకు పని కల్పించాలని, పూర్తికాలం పనిచేస్తున్న వారందరికీ పూర్తి స్థాయిలో వేతనాలు చెల్లించాలని, తదితర డిమాండ్స్ తో సమ్మె చేస్తున్న శిబిరాలను సీఐటీయూ నాయకత్వం సందర్శించి సంఘీ భావం తెలిపింది. అనంతరం టేకులపల్లి లో స్థానిక పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులు తమ న్యాయమైన కోరికలు పరిష్కరించాలని కోరుతూ నేటి సమ్మెకు సీఐటీయూ నాయకులు ప్రారంభిం చారు. ఔట్ సోర్సింగ్ వర్కర్స్ కు క్యాటరింగ్ జీవో 527 రద్దు చేయాలని, జీవో 60 ప్రకారం 15,600 రూపాయల జీతం చెల్లించాలని, 10 నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, గుర్తిం పు కార్డులు, యూనిఫామ్ లు ఇవ్వాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా అమలు చేయాలని, డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు తాము సంఘీభావం తెలియజేస్తున్నామని వారి సమస్యను కూడా పరిష్కరించాలని కోరుతూ నిరవధిక సమ్మె కు ఉపక్రమించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి సుల్తానా, వ్యవసాయ కార్మిక సంఘం నేత కడుదుల వీరన్న, డైలీ వేజ్ నేత పాయం ముత్తయ్య,నాగలక్ష్మి లు ఔట్సోర్సింగ్ కార్మికులు వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకులు ఈసం పద్మ,కుంజ జయ, ఈసం స్వరూప, అంజమ్మ, అనిత, విజయ, భారతి, సుబ్రహ్మణ్యం, తాటి భారతి, టి సుజాత, ఏ కిషన్, వి సుధా, ఈ విజయ, ఈ భద్రమ్మ, రామలక్ష్మీ, శైలజ, దీప, డైలీ వేజ్ వర్కర్లు సమ్మక్క, సరిత, సీతమ్మ,ముత్తయ్య, గరిక నాగులు, ఎర్రమ్మ, ధనలక్ష్మి, బాలమ్మ, రాధ తదితరులు సమ్మె శిబిరాలలో పాల్గొన్నారు.

## హుండీ ఆదాయం లెక్కింపు

**గుర్రంపోడు సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**



గుర్రంపోడు మండల కేంద్రంలో శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం,గ్రామ పెద్దల సమక్షంలో ఉండి లోని పైసలు లెక్కించారు. దేవాలయానికి ఆదాయం,35,880 రూపాయలు వచ్చాయని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెద్ద సత్తయ్య, వైస్ చైర్మన్ వెలుగు బిక్షం, మాజీ ఎంపిటిసి కుప్ప రాములు, మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి వెంకన్న, రావుల సైదులుగౌడ్, వెలుగు జలంధర్, కుప్ప జితేందర్, గంగసాని యాదయ్య, తడక మల్ల అంజయ్య, పురోహితులు, మోపురి కిరణ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ సాయుధ పోరాట యోధుల

## త్యాగాలు చిరస్మరణీయం

**సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్**

**టేకులపల్లి, సెప్టెంబర్ 13(జనంసాక్షి):**

మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలు నైజాం నిరంకుశ పాలన అంతం కోసం సాగిన స్ఫూర్తిగా వారోత్సవాల్లో భాగంగా ముందుగా అరుణ పథకాన్ని సిపిఐ జిల్లా నాయకులు గుగులోతు రామ్ చందర్ ఎగరవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు నివాళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతంగా పోరాట వారోత్సవాలు సెప్టెంబర్ 11 నుండి 17 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుచున్నయని, అందులో భాగంగానే టేకులపల్లి మండలంలో జరుపుతూ భారతదేశ చరిత్రలో అపూర్వమైన అధ్యాయం పేద రైతుల భూధాన్య నిర్మూలన జమీందారీ వ్యవస్థ కూల్చివేత కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన పోరాటయోధుల త్యాగాన్ని శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఆ కాలంలో 1946- 1951 అనేది నిజాం నవాబు పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన పోరాటంలో నాలుగున్నర వేల మంది తెలంగాణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ పోరాటం ప్రధానంగా హైదరాబాద్ సంస్థానంలోని భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం, భూ పంపిణీ, వ్యవసాయ సంస్కరణల లక్ష్యంగా సాగింది. భూమిలేని వారికి భూమిని పంపిణీ చేయడం, ప్రజలను దోపిడి నుండి రక్షించడం ఈ పోరాటం ప్రాముఖ్యత. కమ్యూనిస్టుల నాయకత్వంలో నిజాం పాలనను సవాలు చేసింది. రైతులు కూలీలు గిరిజనులు తుపాకీలు పట్టుకొని జమీందారులు దోపిడిని ఎదిరించారని తెలిపారు. ఈ పోరాటం వల్లే గణనీయమైన సామాజిక మార్పులు చోటు చేసుకున్నయని వివరించారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మ గాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ, మొహిద్దీన్ వంటి మహనీయ సాయుధ పోరాట ఫలితంగా తెలంగాణ ప్రజలకు అన్ని వర్గాల వారు ప్రాణ త్యాగాలు చేశారని, కమ్యూనిస్టులు చేసిన విరోచిత పోరాటాలను తట్టుకోలేకనే నైజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసిన సుదినం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అయిత శ్రీరాములు, రవీందర్, లక్ష్మణ్, బాలు, సత్యం, రాములు, కృష్ణ,యువరాజు సోనీ,బుజ్జి, శారద, కమల, సంధ్య, రాంబాయి తదితరులు పాల్గొన్నారు.

## భూస్వాముల దోపిడి నుండి ప్రజలను కాపాడింది కమ్యూనిస్టులే

○ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం.. ○ 17న జరిగే వార్షికోత్సవాలను విజయవంతం చేయాలి.. ○ ఈ నెల 17న సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ ఖమ్మం రాక.. ○ సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు

**చింతకాని ,సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

చింతకాని మండల పరిధిలో రాయల వీరయ్య భవనంలో ఏర్పాటుచేసిన మండల కమిటీ సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ జమిందార్ జాగిద్దర్ దేశముఖాల భూస్వాముల దోపిడీల నుండి ప్రజలను కాపాడిన యుద్ధమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని భూమి కోసం ముక్తి కోసం అనే నినాదంతో ఆనాడు..1946- 1951 సంవత్సర కాలంలో జమీందారులు జాగిర్దారుల దేశముక్కుల చేతుల్లో నలిగిపోతున్న రైతాంగాలని పేద ప్రజలను వెట్టి చాకిరి నుండి కాపాడి పన్నుల ద్వారా దోచుకున్న సంపదనంతా భూమిలేని నిరుపేదలకు 10 లక్షల ఎకరాలు పంచిపెట్టిన ఘనత ఎర్రజెండా పార్టీలకు ఉందన్నారు అంతేకాదు పదివేల గ్రామాలలో వెట్టి చాకిరి నుండి ప్రజలను విముక్తి కలిగించిన ఘనత ఒక ఎర్రజెండా పార్టీలకు మాత్రమే ఉందని తెలిపారు. ఈనాడు బిజెపి కాంగ్రెస్ పార్టీలు ఎర్రజెండా చేసిన ఘనతను రూపకల్పన లేకుండా చేయాలని కుట్రలతో హిందూ ముస్లింల మధ్య మతాలను రెచ్చగొట్టి అల్లకల్లోలాలు సృష్టించేందుకు పన్నాగాలు చేస్తున్నారన్నారు చాలా రాష్ట్రాలలో ఈనాడు ఎర్రజెండా పాలన కొనసాగుతుంది అంటే నాటి తెలంగాణ సాయుధ తెలంగాణ పోరాటంలో కోసం ఎంతోమంది తమ ప్రాణాలను కోల్పోయి మరణమైన అలాంటి అమరులు త్యాగాల స్ఫూర్తిదాయకమే ఈ నెల 17న జరుపుకునే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని వార్షికోత్సవాలన విజయవంతం చేయాలని తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమరయ్య చాకలి ఐలమ్మ నారాయణరెడ్డి ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు ఆలస్యం రవి దేశ బోయిన ఉపేందర్ తోటకూరి వెంకట నరసయ్య గడ్డం రమణ తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలపై స్కోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ

**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారి సౌజన్యంతో " స్కోప్ " స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలకు నిర్మూలన కొరకు ప్రపంచ సమైక్య ప్రతిజ్ఞ ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు జిల్లాలోని హిందూ దేవాలయాలు. మసీదులు. చర్చిలలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని నేలపట్ల గ్రామంలో హనుమాన్ టెంపుల్ లో పూజారి గ్రామ పెద్దలు చేత ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా సంస్థ మండల కోఆర్డినేటర్ బి నరసింహరాజు మాట్లాడుతూ బాల్య వివాహాలు ఎక్కడ జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా చొరవ తీసుకోవాలన్నారు. ఎక్కడైతే రహస్యంగా జరుగుతున్నట్లు మీ దృష్టికి వస్తే ఆ సమాచారాన్ని ప్రభుత్వం యంత్రాంగానికి, చైల్డ్ లైన్ అధికారులకు, (1098,100/112) టోల్ ఫ్రీ నెంబర్లకు ) తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ప్రధాన అర్చకుడు శేషాచార్యులు కోడం రాములు, చిన్నం చిన్నప్ప, చౌట శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాల్లో విష జ్వరాలు ప్రబలుతున్నాయి

- వైద్య శిబిరాలు ఏర్పాటు చేయండి
- ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్
- వైద్యారంగలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి



**టేకులపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** ఏజెన్సీ ప్రాంత గ్రామాల్లో విష జ్వరాలు ప్రభలుతున్నాయని, వెంటనే ప్రతి గూడెం, తండాలలో ప్రభుత్వం వైద్య శిబియాలను ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న వైద్య సిబ్బందిని భర్తీ ప్రగతిశీల యువజన సంఘం ( పి వై ఎల్ ) డిమాండ్ చేసింది. ఈ మేరకు పి వై ఎల్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆందోళన చేపట్టారు. అనంతరం వైద్యాధికారికి సమస్యలను పరిష్కరించాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో వేలాది గా డాక్టర్, నర్స్, ఏఎన్ఎం , ల్యాబ్ అసిస్టెంట్ ఖాళీగా ఉన్నాయని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించడం లో ప్రభుత్వం విఫలం అయిందని, ఏజెన్సీ ప్రాంతం లో టైఫాయిడ్, మలేరియా,డెంగీ లాంటి విషజ్వరాలు విజృంభిస్తూ బాధపడుతున్నప్పటికీ, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో విష జ్వరాలతో మూలుగు తున్నారని, గ్రామీణ వైద్యుల ఇళ్లల్లో క్యూ కడుతున్నారని, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గ్రామీణ ప్రాంతాలలో మెడికల్ హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలనీ, అదేవిధంగా ప్రైవేటు ఆసుపత్రి ల దోపిడీ ని అరికట్టాలని, వైద్య రంగంలో ఉన్న ఖాళీలు భర్తీ చేయాలనీ, వెంటనే వైద్య రంగ సమస్య లు పరిష్కారం చేయాలనీ, లేకుంటే ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా వైద్య అధి కారిని, వైద్య శాఖ మంత్రిని కలసి ఆందో ళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు తోటకూరి సతీష్, కొడేం రవి, భూక్య లక్ష్మణ్, పూనేం సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### తుంగతుర్తి లో గుంతలు పడ్డ మెయిన్ రోడ్డుకు

# మరమ్మతులు వెంటనే చేపట్టాలి

**అన్నెపర్తి జ్ఞాన సుందర్.. బార్ అసోసియేషన్ అధ్యక్షులు**



**తుంగతుర్తి సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** తుంగతుర్తి మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు గుంతలు పడి ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందని వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని. తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్నెపర్తి జ్ఞాన సుందర్ అన్నారు శనివారం మండల కేంద్రంలో గుంతలు పడ్డ మెయిన్ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మెయిన్ రోడ్డు మరమ్మతు విషయమై గత నెలలో ముఖ్యమంత్రి జిల్లా మంత్రి అధికారులకు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు దీంతో రాష్ట్ర ఇంజనీరింగ్ అధికారులు వెంటనే రోడ్డుకు మరమ్మతులు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు. దీంతో ఈ నెల3 తేదీన సూర్యాపేట జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో పాటు డి ఈ ఏఈలు తుంగతుర్తికి వచ్చి గుంతలు పడ్డ రోడ్డును పరిశీలించారు నాలుగు రోజుల్లో మరమతులు చేస్తామని చెప్పినట్టు తెలిపారు. కానీ అధికారులు ఇంతవరకు వచ్చి చేస్తామంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. రోడ్డు గుంతలు ఏర్పడడం వల్ల వాహనదారుల నడుము డిస్కులు దెబ్బ తిని నడుము నొప్పి బారిన పడుతున్నారని అన్నారు.ఏ రోజు ఫోన్ చేసిన రేపు చేస్తామని చెబుతున్నారు.కానీ చేయడం లేదు. అందుకే ప్రభుత్వానికి. మరోకసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి. వెంటనే పనులు ప్రారంబించాలని ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ అధికారులను కోరుకున్నట్టు తెలిపారు.

### పెండింగ్ స్కాలర్ షిప్ రీయింబర్స్ మెంట్‌ను

# తక్షణమే విడుదల చేయాలి



**మట్టిపల్లి వెంకట్ యాదవ్ బిఆర్ఎస్ నేత..**

**తుంగతుర్తి సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్ మెంట్ ను విడుదల చేయాలని టిఆర్ఎస్ నేత మట్టిపల్లి వెంకట్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆయన శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాతూ రాష్ట్రం లో ఫీజు రియింబర్ మెంట్ 10 వేల కోట్లు రూపాయల బకాయి వుందని వాటిని విడుదల చేయకుంట ప్రభుత్యం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు.వాటిపై ఇప్పటికే ఈ ప్రభుత్యం రీయింబర్స్ మెంట్ విడుదల చేయడం లో నిర్లక్ష్యం వహిస్తూ దని ప్రైవేట్ కళాశాలలు కూడా బంద్ కు పిలుపు నిస్తున్నాయని ఇదే జరిగితే దరిదాపు 10లక్షల మంది విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ,కనీసం రాష్ట్రం లో విద్యాశాఖకు మంత్రిని కూడా నియమించకపోవడం ప్రభుత్వ అసమర్థ పాలనను కొనసాగిస్తుందని ,రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలం అయింది ఆయన ఎద్దేవా చేశారు తక్షణమే విద్యార్థుల కు ఇవ్వాల్సిన స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## లోక్ అదాలత్ లో 491 కేసుల పరిష్కారం

రామన్నపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి): రామన్నపేట కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి.రత్న కుమారి ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. లోక్ అదాలత్ లో 491 కేసులు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగూడూరు స్టేషన్ పరిధిలో క్రిమినల్ కేసులు 107, ప్రీ లిటికేషన్ కేసులు 32, భూ వివాద కేసులు 04, ఇతర పిట్టి కేసులు 348 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకోవడం బదులు రాజీయే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ అదాలత్ వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో




అడ్వకేట్ లు, వివిధ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ అడ్మిషన్ల కొరకు చివరి అవకాశం

**స్పాట్ అడ్మిషన్స్ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**డాక్టర్ ఎం.హరిప్రియ ప్రిన్సిపల్**



**దేవరకొండ, సెప్టెంబర్ 13(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్స రానికి స్పాట్ కౌన్సెలింగ్ అడ్మిషన్స్ నిర్వహిస్తు న్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరిప్రియ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం పాసైన గిరిజన(ఎస్టీ) మహిళ విద్యార్థినులు నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అడ్మిషన్లు ఈనెల 15, 16 తేదీలలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళాశాలలో కోర్సులు: బిఏ,బీకాం, బీఎస్సీ( ఫిజికల్ సైన్స్,లైఫ్ సైన్స్ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల గిరిజన (ఎస్టీ) విద్యార్థినులు దరఖాస్తు చేసు కోవాలని సూచించారు. ఇతర వివరాల కొరకు 7285959948, 7993747284 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# విద్యా వ్యవస్థ పై ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ ఎఫెక్ట్

❑ 70 శాతం వరకు మూసివేసిన బడ్జెట్ డిగ్రీ, ఇంటర్ కాలేజీలు.. ❑ అదే బాటలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు..

❑ బకాయిల విడుదలపై ఏకమైన అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు.. ❑ ఈనెల 15 నుండి కాలేజీలు నిరవధిక బంద్:..

**కోదాడ, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ దెబ్బకు విద్యా సంస్థలన్నీ మూసి వేసే దశకు చేరుకున్నాయి.! ఇప్పటికే రాష్ట్రంలో 70% వరకు బడ్జెట్ ఇంటర్, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి. అదే బాటలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రమాదపు అంచనా పడినట్లే. గత 3 సంవత్సరాల నుండి ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు 8000 కోట్ల వరకు ఉన్నాయి. ఈ ఏడాదితో కలిపి 10 వేల కోట్ల వరకు అంచనా. కేవలం ఎస్సీ నిధులు 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా పెండింగ్ 60 శాతం వరకు ఉన్నాయి.. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్స్ కొరకు కాలేజీల వద్ద పడిగాపులు పడుతున్నారు. ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితులలో యాజమాన్యాలు ఉన్నాయి .



స్కాలర్షిప్ స్కీమ్ తో పేద, మధ్య తరగతి విద్యార్థులు నాణ్యమైన విద్యను ప్రైవేట్ కాలేజీలలో పొందు తున్నారు. విద్యార్థులు ఆ స్కీమును ఉపయోగిం చుకొని ఉన్నత ఉద్యోగాలుసాధించారు. ప్రస్తుతం పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో 30 సంవత్సరాల నుండి నడుస్తున్న కాలేజీలు మూతపడ్డాయి. ఉమ్మడి నల్గొండ జిల్లానే తీసుకుంటే డిగ్రీ, ఇంటర్ కాలేజీలకు పెండింగ్ బకాయిలు 200 కోట్లు ఉన్నాయి. వీటిలో టోకెన్స్ వచ్చినవి 150 కోట్ల పై మాటే... చేసేదేమీ లేక 120 డిగ్రీ కాలేజీలు మూసివేశారు. పరిస్థితి ఇలానే ఉంటే భవిష్యత్తులో ప్రైవేట్ కాలేజీల ఉనికి కష్టమే.

**ఈనెల 15 నుండి కాలేజీలు నిరవధిక బంద్:**

ఈనెల 15 నుండి ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యాసంస్థలు బంద్ ప్రకటించాయి.ఏప్రిల్ నెలలో డిగ్రీ యాజమాన్యాలు కళాశాల బంద్ కొనసాగించారు. రాష్ట్రంలో అన్ని కాలేజీలకు తాళాలు కూడా వేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ హామీ మేరకు విరమించుకున్నారు. కానీ నిధులు విడుదల కాకపోవడంతో మరొకమారు బంద్ కు సిద్ధమవుతున్నారు.



ఏలూరి ని సన్మానించిన వసతి గృహ సంక్షేమ అధికారులు

**ఖమ్మం, (జనంసాక్షి):** సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ "జాయింట్ స్టాఫ్ కౌన్సిల్" ఏర్పాటులో కీలక భూమిక వహించిన టిజిఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ అండ్ టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలసి చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది, ఈ సమస్యలపై ప్రభుత్వ అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ కోణార్, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు, కోశాధికారి కె.తిరుపతిరావు, సెంటర్ ఫోరం బాధ్యులు పి.హనుమంతరావు, వసతి గృహ సంక్షేమ అధికారులు సిహెచ్.నాగమణి, బి.వసంత, మాధురి,బాలాజీ, నరసింహ రావు, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలు పటిష్టం చేయాలి..

○ భవిష్యత్ అంతా గులాబీ జెండా దే..

○ బిఆర్ఎస్ నియోజకవర్గస్థాయి సమావేశం లో నేతలు ..

**భద్రాచలం సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలను పటిష్టం చేయాలని నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ, బోదేబోయిన బుచ్చయ్య అన్నారు. భద్రాచలం పట్టణంలోని తెలంగాణ టూరిజం హెూటల్ లో బి ఆర్ ఎస్ భద్రాచలం నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయకులు, మండలాల అధ్యక్ష, కార్యదర్శి ల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో



వారు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా బి ఆర్ ఎస్ బలమైన రాజకీయ పార్టీగా ఉందని, గెలిచిన ఎమ్మెల్యే పార్టీ మారినా.. పార్టీ చెక్కుచెదరలేదని, అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ స్థాయిలో గ్రామ కమిటీలు, వార్డు కమిటీలు వేసి పార్టీ నిర్మాణం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు సాగి శ్రీనివాస్ రాజు, మండల అధ్యక్షులు పెనుమల్లు రామకృష్ణ రెడ్డి, గంప రాంబాబు, దొడ్డి తాత రావు, ఐనవోలు పవన్ కుమార్, కణితి రాముడు, ఎండీ జానీ పాషా, ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణ చందర్ రావు, సోమిడి నరసింహ రావు, సాంబమూర్తి, జానకి రమణ, శాశగిరి స్వామి తదితరులు పాల్గొన్నారు.





# యూనిటీ ఫార్మసీ కళాశాలలో హెటిరో డ్రగ్స్ లాబరేటరీ ఆధ్వర్యంలో నియామకాలు

**భువనగిరి, సెప్టెంబర్ 13(జనం సాక్షి)** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం చివరి సంవత్సరం ముగిసిన విద్యార్థులకు హెటిరో డ్రగ్స్ లబరేటరీ ప్రాంగణం లో నియమాకాలకు ఇంటర్వ్యూలు నిర్వహించినారు. ఇట్టి ప్రాంగణ నియమ కాలలో 12 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంపికైనారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీ ఏ ప్రభాకర్ రెడ్డి , కళాశాల డైరెక్టర్ పి గోవర్ధన్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ , పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత ప్రాంగణ నియమకాలలో ఎన్నికైనటువంటి విద్యార్థిని విద్యార్థులను అభినందించినారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీమతి సునీత, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, నాగరాజు, అహ్మద్, ప్రియాంక, అమర్నాథ్, పారిజాత, అమూల్య, మహేష్, రవీందర్, కృష్ణ మరియు హెటిరో డ్రగ్స్ లబరేటరీ హెచ్ ఆర్ డిపార్ట్మెంట్ బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేరు పలికే స్థాయి మీది కాదు : పీరినాకి నవీన్

○మీ బి ఆర్ ఎస్ పాలనలో కలిసి దోచుకుంది సరిపోలేదా??

○కాంగ్రెస్ పార్టీ పై ఎన్ని పోస్ట్ లు పెట్టిన ప్రజలు నమ్మరు

**మణుగూరు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ పేరు పలికే స్థాయి నీది కాదనీ,మణుగూరు ప్రజలకు చేసిన అన్యాయం ఇంకా మరవలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ అన్నారు. శనివారం మణుగూరు కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ... సామాజిక మాధ్యమాలలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీనీ ఉద్దేశించి పనికిరాని చిల్లర పోస్టులు పెడుతూ క్షణిక ఆనందం పొందుతూన్నారని అన్నారు. మణుగూరు మండలంలో గొప్పలు చెప్పుకుంటున్న కార్మిక నాయకుడుగా ప్రజలను పిడించుకొని దోచుకున్నది సరిపోలేదా. మిమ్ముల్ని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపడుతున్నారు అంటే మీ స్టాయి ఏంటో అర్థమవుతుంది. గత అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్ లో మీకు వ్యతిరేకంగానే అత్యధిక మెజార్టీ తో గెలిచి సత్తా ఏంటో చూపించింది అప్పుడే



మర్చిపోయారా మీ టిబిజికెఎస్ నాయకుడికి భయపెట్టే దమ్ము మర్చిపోయి మాట్లాడటం హాస్యాస్పందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పే అర్హత కూడా మీకు లేదన్నారు. మీరు జాగ్రత్త మాట్లాడకపోతే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు.



బాలాజీ నగర్‌లో ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ లో ముశం ధనలక్ష్మి హరి ఆధ్వర్యంలో కొన్ని సంవత్సరాలుగా బొడ్డెమ్మ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళలు, సంప్రదాయాలు, సంస్కృతులకు నిలయం తెలంగాణ అని అన్నారు. బొడ్డెమ్మ అంటే చిన్న పిల్ల అని, భాద్రపద మాసంలో వచ్చే పౌర్ణమిని బొడ్డెమ్మల పున్నమి అంటారని తెలిపారు. ఈ నెలలో పౌర్ణమి తరువాత వచ్చే పంచమి నుంచి చతుర్దశి వరకు బొడ్డెమ్మ పండుగ ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. బొడ్డెమ్మను గౌరీదేవిగా పిలుస్తారని,బొడ్డెమ్మ ఏర్పాట్లు పెళ్లి కానీ అమ్మాయిలు చేయడం వల్ల త్వరగా పెళ్లి అవుతుందని, కోరుకున్న కోరికలు నెరవేరతాయనే నమ్మకం ఉందన్నారు. తొమ్మిది రోజుల తర్వాత బొడ్డెమ్మను నిమజ్జనం చేస్తారని,ఆ మరుసటి రోజు అమావాస్య రోజున బతుకమ్మ వేడుకలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జల కళ్యాణి, సీత శాంతలక్ష్మి, రాజబోయిన సుజాత, సీత రమణ ,శ్యామల అరుణ,కస్తూరి స్వప్న,ఒంటెద్దు నిర్మల, దాసరి సునీత, మగ్గం సుజాత, కైతోజు రమ, కుంచం సుగుణ, కిత తేజ , కళావతి,ధరావత్ దివ్య , యల్లంకొండ అనుష, మోర మానస, తండు గ్రీష్మ , గుడియా, ధరావత్ పార్వతి,విజయ,నాగమణి, రేణుక, కీత ధనమ్మ, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో బాల్యవివాహాలను నిషేధించాలి ప్రపంచ వ్యాప్తంగా ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేస్తున్న పురోహితులు, (ఎయిడ్) సంస్థ బాధ్యుడు వి. సోమన్న

**సూర్యాపేట సెప్టెంబరు 13 (జనంసాక్షి) :** అన్ని దేవాలయాల్లో బాల్యవివాహాలను జరగకుండా నిషేధించాలని, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్, (ఎయిడ్) సంస్థ మండల కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ వి.సోమన్న అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భగవత్ గీత మందిర్ , వెంకటేశ్వర దేవస్థానం ఆలయాల ప్రాంగణంలో గాని మరే ఇతర ప్రదేశంలో గానీ బాల్యవివాహాలు నిర్వహించరాదని తెలిపారు,చట్టానికి విరుద్ధంగా ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహించిన యెడల బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించబడుతుంది, ఎవరైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా డైల్ 100 కు ఫోన్ చేయాలని తెలిపారు. జిల్లాలో బాల్య వివాహాలను సమూలంగా నిర్మూలించడానికి నిరంతరం అవగాహన కార్యక్రమాలు బాల్యవివాహాల నిర్మూలనకై ప్రతిజ్ఞలు చేపిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని, బాల్ వివాహముక్తుభారత్ నినాదంతో 2030 కల్లా బాల్యవివాహాలను లేని భారతదేశంలో చూడడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు సత్యనారాయణ శాస్త్రి, వెంకటరమణ శాస్త్రి, ఆలయ .కమిటీ అధ్యక్షులు మొరిశెట్టి రామ్మూర్తి, ఎయిడ్ సంస్థ సభ్యులు జి వెంకటేష్,పి. ఎలేందర్ ,సుజాత భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు..

# అశ్రమ వర్కర్ల వేతనాల జీవో నిలిపివేయాలి

❑ఉద్యోగ భద్రత కల్పించాలి - సీఐటీయు

❑ప్రారంభమైన హాస్టల్ వర్కర్ల నిరవధిక సమ్మె



**కారేపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** గిరిజన ఆశ్రమ పాఠశాల హాస్టల్స్‌లో పని చేస్తున్న డైలీ వేజ్, పార్ట్ టైం వర్కర్లకు వేతనాల చెల్లింపుకు 2021 జూన్ 15వ తేదీన ఆర్థిక శాఖ విడుదల చేసిన జీఓ 64 ను నిలిపివేయాలని సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర డిమాండ్ చేశారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వర్కర్లు నిరవధిక సమ్మెకు దిగారు. శాంతినగర్,మేకల తండా ఆశ్రమ పాఠశాలలు,కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాల గర్ల్స్ హాస్టల్స్ వద్ద సమ్మె కేంద్రాలను సీఐటీయు నేత కే.నరేంద్ర సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా 2021లో ఇచ్చిన జీఓ నెంబర్ 64ను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు పూనుకోవటం ద్వారా గిరిజన కార్మికులకు నెలకు రూ.4 వేల నుండి రూ.15 వేల వరకు వేతనాలు తగ్గుతున్నా యన్నారు. హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు లేకపోవడం సిగ్గుచేయదానికి కే నరేంద్ర విమర్శించారు. జీవో 2012 సవరించి 2014 నాటికి ఐదు సంవత్సరాలు సర్వీస్ ఉన్న ప్రతి ఒక్కరిని పర్మినెంట్ చేయాలన్నారు. రూ. 10 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని, రూ. 5లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, గత సమ్మె కాలపు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమ్మెకు ఐఎఫ్‌టీయు జిల్లా నాయకులు భూక్య శివనాయక్ సంఘీభావం తెలిపారు. ఈ సమ్మెలో యూనియన్ నాయకులు బమ్మల అనంత రాములు, నందియా, మాతఅ, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి, లక్ష్మి, గురువమ్మ, శ్రీను, రాధమ్మ, బుజ్జయ్య, స్వరూప, నాగయ్య, బాబుసింగ్ తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి క్రాస్ రోడ్‌లో సైడ్ డ్రైనేజీ కి ప్రతిపాదనలు

**కారేపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** కారేపల్లి క్రాస్ రోడ్ (రామలింగాపురం)లో నూతనంగా సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టేందుకు అధికారులు ఆదివారం ప్రతిపాదనలు రూపొందించారు. గత నెల 28వ తేదీన స్థానికుల అభ్యర్థనతో గ్రామంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్ లు పర్యటించి డ్రైనేజీ సమస్యను పరిశీలించారు. సైడ్ కాలువల నిర్మాణానికి అయ్యే వ్యయ ప్రతిపాదనలను సంబంధిత అధికారు లతో రూపొందించి తనకు పంపించాలని ఎంపీ వద్దిరాజు రవి చంద్ర మాజీ వైరా ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణకు సూచించారు. దీంతో పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) రాజశేఖర్, వర్క్ ఇన్స్పెక్టర్ వినయ్ లు కారేపల్లి క్రాస్ రోడ్ ను సందర్శించి సైడ్ కాలువలకు కొలతలు వేశారు. సంబంధిత ప్రతిపాదనను ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ, కాంట్రాక్టర్ బానోతు రాందాస్, గ్రామస్తులు సిద్ధంశెట్టి నాగయ్య, షేక్ సైజన్, సురభి సాగర్, షేక్ పెద్ద పాషా, కసాని వెంకన్న, అనుముల నర్సయ్య, సైజన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా**

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** సమాజంలో విద్యార్థులకు విజ్ఞానాన్ని, భవిష్యత్తును, మంచి చెడులను అందించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని ఎన్.హెచ్.ఆర్.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా అన్నారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాలలో సౌకర్యాలు ఎలా ఉన్నప్పటికీ క్రమశిక్షణ, అంకిత భావంతో సమయ భావన పాటిస్తూ విద్యార్థులకు బోధన అందించేది ఉపాధ్యాయులు మాత్రమే అని అన్నారు. అలాంటి ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేస్తూ గ్రామీణ విద్యార్థులకు ఉత్తములుగా తీర్చిదిద్దుతున్న గొట్టిముక్కల ఎంపియుపిఎస్ ఉపాధ్యాయుడు రమావత్ బాలాజీ రాథోడ్ ను ఎన్.హెచ్.ఆర్.సి ఆధ్వర్యంలో గౌరవంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయుడు రామావత్ బాలాజీ రాథోడ్ మాట్లాడుతూ తనును గౌరవించి సన్మానించిన ఎన్ హెచ్ ఆర్ సి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దిశెట్టి సత్యనారాయణ, గార్లపాటి శ్రీనివాస్, ఎండి అల్తాఫ్, ఎస్కె నజీర్, కొండ్రెడ్డి శ్రీనివాస్, ముదిగొండ యాదగిరి, ఎండి జహీర్, ఎండి ఫయామ్, బి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.






## భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**గొరిగే సోములు**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

యాదాద్రి భువనగిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షుడు గొరిగే సోములు కోరారు. చౌటుప్పల్ మున్సిపల్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మహాసభ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొరిగె సోములు మాట్లాడుతూ అందమైన భవనాల నిర్మాణంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలు, మట్టి పనివారు, రాడ్ బెండింగ్, సెంట్రింగ్, కాంక్రీట్, కార్పెంటర్స్, పెయింటర్స్, ప్లంబర్, టైల్స్, మార్బుల్స్, ఎలక్ట్రీషన్ ల పాత్ర కీలకమన్నారు. నిర్మాణ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వారిలో అత్యధిక కార్మికులే అనేక కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1996భవన నిర్మాణ కార్మిక చట్టం వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని నూతన లేబర్ కోడ్ ల పేరుతో తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఈ కోడ్ ను రద్దుకు భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులను ఐక్యం చేసి నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎండి పాషా, గుణమోని రాములు, కలకుంట్ల శివ, శ్రీరాములు, బత్తుల దాసు, గోశిక కరుణాకర్, ఆదిమూలం నందీశ్వర్, బందారు నరసింహ, తొర్పునూరి మల్లేష్, స్వామి, ఉప్పాగుల శ్రీను, అంజిరెడ్డి, పాండు, కనకయ్య, ఐలయ్య, ధర్మారెడ్డి, ధర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు అన్ని రంగాలలో రాణించాలి

**-జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం నర్సిరెడ్డి**



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి ):** విద్యార్థినీలు అన్ని రంగాలలో రాణించాలని జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ హై స్కూల్ హెచ్ఎం నర్సిరెడ్డి అన్నారు. శనివారం ఎస్సీ బాలికల వసతి గృహం నందు నిర్వహించిన హాస్టల్ విద్యార్థి నిలు, తల్లిదండ్రుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు చదువుల్లో, ఆటపాటల్లో, సాంస్కృ తిక క్రీడా రంగాల్లో ముందుండాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థినిలు కావలసిన వసతులు, కల్పిస్తూ పౌష్టికాహారాన్ని అందిస్తూ, ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ తో కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థినులు బాగా కష్టపడి చదివి ప్రయోజకులై తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు, విద్యా వసతిని కల్పించిన ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యార్థినిలు , తల్లిదండ్రులు కూడా తమ పిల్లల నడవడికపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పాఠశాల నుండి, హాస్టల్ నుండి, ఇంటికి వచ్చినప్పుడు తమ పిల్లలను సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచాలని సూచించారు. నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ మోసాలు, నేరాలు ఘోరాలు, చెడు వ్యసనాలు, అలవాట్లకు వారు దూరంగా ఉంటారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారిణి బొంత సరిత, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం..

**కె సురేష్ సీనియర్ సివిల్ జడ్జి**

**కోదాడ, శనివారం13 (జనంసాక్షి):** రాజీమార్గమే రాజమార్గమని లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడి ఇరుపక్షాలు తమ సమయం,డబ్బు ఆదా చేసుకోవచ్చని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ అన్నారు.శనివారం కోదాడ కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇరుపక్షాలు లోక్ అదాలత్ లో తమ కేసులు రాజీ పడడం ద్వారా సమన్యాయం జరుగు తుందని, కోర్టుల చుట్టూ తిరిగి తమ అమూల్యమైన సమయం , డబ్బు వృధా చేసుకోవద్దని, క్షణికావేశంలో జరిగే తప్పులను సరిదిద్దుకోవడానికి రాజీ మార్గం మంచిదన్నారు.అన్నివర్గాల ప్రజలు చట్టప్రకారం తమ జీవన విధానాన్ని కొనసాగిస్తూ,నేరాలకు దూరంగా సక్రమమైన మార్గంలో వెళ్లాలని కోరారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య , మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్ డి జాకీయా సుల్తానా ,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ,లోక్ అదాలత్ సభ్యులు తమ్మినేని హనుమంతరావు, వెంకటేశ్వరరావు టి.సీతారామరాజు, జె.శివకృష్ణ , సీనియర్ న్యాయవాదులు ఎస్.రాధాకృష్ణ మూర్తి,సిలివేరు వెంకటేశ్వర్లు,గట్ల నర్సింహారావు, ఈదుల కృష్ణయ్య, నాగుబండి కృష్ణమూర్తి, నవీన్, చలం, కె.మురళి, గోవర్ధన్,హేమలత,ఏ పి.పి.గౌస్ పాషాకోర్టు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి

**రామన్నపేట, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** మండలంలోని సూరారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికుడు వాటర్ మెన్ కుషాంగుల యాదయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. రామన్నపేట మండల కమిటీ తరపున గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె ఎల్లయ్య నకిరేకంటి రాము ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఆయా గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు సూరారంలో యాదయ్య ఇంటికి వెళ్లి అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు. గ్రామపంచాయతీ నుండి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను పంచాయతీ కార్యదర్శి స్వరూప రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బందెల బిక్షం మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం లేక, మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పిటల్ లో చూపించుకోలేక చాలామంది కార్మికులు మృతి చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికులు ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల ఖర్చు కనీసం యాభై వేల రూపాయలు ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యంగా 10 లక్షల రూపాయలు ప్రభుత్వం తరఫున ఇవ్వాలని డిమాండ్ చేశారు. యాదయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి, తన కుటుంబానికి గ్రామ ప్రజలు మరియు ఇతర గ్రామల ప్రజల ద్వారా1,09811 రూపాయల విరాళాలను సేకరించి గ్రామపంచాయతీ మండల కమిటీ తరపున పంచాయతీ కార్యదర్శి స్వరూప రెడ్డి బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేశారు. విరాళాలు అందజేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ మంచాల రేణుక, గాదె సాయిలు, నకిరేకంటి పరశరాములు, సరిత, మచ్చగిరి, మంద నరసింహ, దోమల యాదయ్య, కందుల నరసింహ, నకరికంటి కృష్ణ, గాదె యాదయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని, భావిభారత పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ అన్నారు.ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో పనిచేసిన గురువులను సన్మానించుకోవటం ఉపాధ్యాయ సంఘాల బాధ్యతని తెలిపారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన భూపతి స్వరూపారాణిని ఆ సంఘ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.అనంతరం సంఘ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం బాధ్యతను మరింత పెంచే విధంగా ఉంటుందని అన్నారు.విద్యార్థుల మనసుల్లో మనకు ఎప్పుడైతే స్థానం ఉంటుందో అదే అత్యున్నతమైన అవార్డుగా భావించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి నాగయ్య, ఏనూగుతల రమేష్, భూపతి శ్రీనివాస్, నాయకులు ముంత శ్రీనివాస్, గుణగంటి కృష్ణ,బత్తుల ఉపేందర్, సోమగాని రమేష్,వీసవరం శ్రీనివాస్ రెడ్డి,బుర్రి శ్రీనివాస్, ఏలే హరికృష్ణ, కాసర్ల వెంకన్న, గిలకత్తుల కేశయ్య,కాసర్ల సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ

○ సెప్టెంబర్ 17 ప్రజా పాలనా దినోత్సవం అర్థరహితం ○ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

○ సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి సిపిఐ ○ 77వ తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు




**దేవరకొండ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)** నైజాంను తరిమికొట్టి ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను అందించిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ఆరోపించారు. ఈ నెల 11 నుండి 17 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పడమటి పల్లి గ్రామంలో ఉన్న అమరవీరుల స్మారక స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం పడమటిపల్లి నుండి దేవరకొండ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు, ప్రజా పోరాటంలో భాగస్వాములైన అమరుల స్మారక స్తూపాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి మాట్లాడుతూ భూమికోసం,భుక్తి కోసం,తెలంగాణ విముక్తి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో సాయుధ పోరాటం చేసి నిజాం నియంత పాలన నుంచి, దొరల, భూస్వాముల అరాచకాల నుండి నాటి తెలంగాణను విముక్తి చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు జోహార్లు అర్పించారు. ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17న అన్ని జిల్లా కేంద్రాలలో జాతీయ జెండాలు ఎగురవేయాలని నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని, కాని ఆ రోజు ప్రజా పాలన దినోత్సవంగా జరుపుతామనడం అర్థ రహితమన్నారు. సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని కోరారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు.

సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర వేల కమ్యూనిస్టు అమరుల త్యాగాలతో ఎర్రబారిన తెలంగాణ నేల..నిజాం నిరంకుశ పాలనను కూలదోసింది కమ్యునిస్టులే . పటేల్ సైన్యం కాదు.తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూ%శీ% బుచ్చిరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండి మైనొద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,సహాయ కార్యదర్శి నూనె రామస్వామి,పట్టణ కార్యదర్శి వలమల్ల ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు పల్లా రంగారెడ్డి, తదితరులు ఉన్నారు.



## క్రీడలు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయ

**హుజూర్ నగర్ సిఐ చరమంద రాజు**

**మేళ్లచెరువు (జనంసాక్షి)** శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి బాలికల కబడ్డీ పోటీలను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. గ్రామాల్లో ఎక్కువగా అభిమానించే ఆట కబడ్డీ అని కబడ్డీని ఎక్కువ సంఖ్యలో అభిమానులు ఆదరిస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డీ పోటీలను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడలలో గెలుపుటములు సహజమని క్రీడాకారులు ఓటమిని అంగీకరించి గెలుపు దిశగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎస్సై పరమేష్, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహ రావు, మండల అధ్యక్షుడు శెట్టి రామచంద్ర రావు,మండల కార్యదర్శి బసవయ్య,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లి కస్తూర్బాలో హిందీ దినాస్

**ఆకట్టుకున్న విద్యార్థినుల కళారూపాలు**

**కారేపల్లి, సెప్టెంబర్13(జనంసాక్షి) :** కారేపల్లి కసూర్బాగాంధీ విద్యాలయంలో శనివారం హిందీ దివాస్ ను నిర్వహించారు. విద్యార్థులకు హిందిలో ఉపన్యాస, క్విజ్, వ్యాస రచన పోటీలను నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. ఈసందర్బంగా విద్యార్థినులు నృత్యాలు, నాటికలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. విద్యార్థులనుద్దేశించి స్పెషల్ ఆఫీసర్ జీ.ఝాన్సీ సౌజన్య మాట్లాడుతూ జాతీయ భాష హింధీపై పట్టు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు షాహినిసుల్తానా, చీకటి ఝాన్సీ, ఎం. స్వాతి, జీ. విజయమమత, మల్లెంపాటి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.